


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 23 ఆగస్టు 2025 పేజీలు 8


ఆ కార్యాలయంలో...

# ఆయనే మోనార్క్ అట...!



**తిరువూరు, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓ కార్యాలయంలో ఆయనే మోనార్క్ అట... దీంతో ఆ కార్యాలయ ఉద్యోగులు హడలెత్తిపోతున్నారని తెలియ వచ్చింది. తిరువూరు మండలంలోఎప్పుడు లేని ఓ విచిత్ర పరిస్థితి ఇప్పుడు నెలకొంది, మండల పరిధిలోని ఓ కార్యాలయంలో పలువురు ఉద్యోగులు మేము ఇక్కడ ఉద్యోగాలు చేయలేం అంటూ అందోళ్ళన చెందుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆ వింత పోకడలతో అక్కడ ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఆ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు డిప్యూటెషన్ పై బయట మండలాలకు వెళ్ళేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇక్కడ ఉద్యోగం చేయటం కంటే సెలవు పెట్టి ఇంట్లో వుండటం మేలు అని వారిలో వారు చర్చించుకుం టునారట. ఈ బాధ బరించలేము బాబోయి అంటూ వాపోతున్నట్లు వినికిడి. దీనితో ఉద్యోగుల పరిస్థితి కక్కలేక మింగలేక పోతున్నట్లు వుందట, ఎది ఏమైనా కానీ కార్యాలయం ముందు అందరం కలిసి ధర్నా చెద్దమా అంటూ వారిలో కొందరు మదన పడుతున్నట్టు తెలుస్తుంది. అసలు ఆ ఉద్యోగులు బయట మండలాలకు ఎందుకు వెళ్ళాలి అనుకుంటున్నారు... అక్కడ వారికి జరుగుతున్న ఇబ్బంది ఏమిటి, వారిని ఇబ్బంది పెడుతుంది ఎవరు..? ఎందుకు వారు ఇక్కడ మేము ఉద్యోగాలు చేయలేము అంటున్నారు దానికి కారణం కూడా తెలియాల్సి వుంది, ఎది ఏమైనప్పటికీ పలువురు ఉద్యోగులు ఇతర మండలాలకు వెళ్ళడానికి చేస్తున్న ప్రయత్నాల వెనుక బలమైన కారణమే ఉండి వుంటుందని ప్రచారం జరుగుతుంది. ఆ కార్యాలయంలో ఉద్యోగులు ఎందుకు ఇతర మండలాలకు పోవాలని చూస్తున్నారు, అసలు వారిలో ఎందుకు ఆ అభిప్రాయం వస్తుంది, దీనిపై ఉన్నత స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో

- బెంబేలు ఎత్తుతున్న ఉద్యోగులు
- ధర్నాకు సిద్ధం...
- అక్కడ ఓ విచిత్ర పరిస్థితి...
- మేము ఇక్కడ ఉద్యోగాలు చేయలేం..!
- అక్కడ వారికి వచ్చిన ఇబ్బంది ఏమిటి...?

దృష్టి సారిస్తే వాస్తవాలు బయటకు వచ్చే పరిస్థితి కనిపిస్తుందని అర్థమవుతుంది. విషయం తారస్థాయిలో రచ్చకెక్కడంతో పలువురు ఉద్యోగులు మధ్య చర్చ జరుగుతున్నట్లు సమాచారం, ఉన్నత స్థాయి అధికారులు విచారణ తో ఈ మోనార్క్ బండారం బయట పడుతుందా లేదా వేచి చూడాల్సిందే..!

# 25 నుంచి ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డులు




- నాలుగు విడతల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ
- రేషన్ షాపుల దుకాణాల వద్ద అందజేత
- నమూనా స్మార్ట్ రేషన్ కార్డులు విడుదల
- వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజలకు సంక్షేమంతోపాటు పారదర్శకంగా కొత్త సాంకేతికతతో ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేస్తుంటారని, ఆవిధంగా పనిచేస్తున్నామన్నారు. ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్డ్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్దనే గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు. 6,71,000 కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 16,67,032 రేషన్ కార్డుల అప్లికేషన్స్ కి అప్రూవల్ ఇచ్చామని,కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, ఆన్ లైన్ లో ధరఖాస్తుల ప్రక్రియ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. రేషన్ పంపిణీ 93 శాతానికి పెరిగిందన్నారు. రేషన్ డెలివరీ లో సర్వీసు పెరిగిందన్నారు. స్మార్ట్ కార్డుల పంపిణీకి సంబంధించి సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించామన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు సాంకేతికతను ఉపయోగించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భారీ స్థాయిలో సాంకేతికతను ఉపయోగించి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం దేశంలో బహుశా ఇదే మొదటిసారి అని అన్నారు. స్మార్ట్ కార్డుల్లో ప్రభుత్వ చిహ్నంతోపాటు కుటుంబ సభ్యుల వివరాలు, సేఫ్టీ కోసం క్యూఆర్ కోడ్, కస్టమర్ టోల్ ఫ్రీ నంబర్ కూడా ఉంటుందన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఎవరైనా ఎప్పుడైనా ఫోన్ చేయొచ్చన్నారు. 2 నెలలుగా స్మార్ట్ రేషన్ కార్డుల కసరత్తు చేశామన్నారు. చివరి మైలులో ఉన్న వ్యక్తికి కూడా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. స్మార్ట్ కార్డులు రాష్ట్రం నుంచి జిల్లాకు అక్కడ నుంచి మండలాలకు, మండలాల నుంచి ఆయా రేషన్ షాపులకు బాక్స్ ల్లో భద్రంగా క్యూఆర్ కోడ్ తో చేరుస్తామన్నారు. దీనివల్ల ట్రేస్ బులిటీ సులువుగా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతి నెలా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన దాదాపు 16,73,000 మందికి రేషన్ ను డోర్ డెలివరీ చేస్తున్నా మన్నారు. ఆగస్టు 25 నుంచి 9 జిల్లాల నుంచి ఉచిత స్మార్ట్ కార్డుల పంపిణీని ఆయా జిల్లాల్లో మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో ప్రారంభిస్తారన్నారు. మొదటి విడత 25.08.2025 నుంచి 9 జిల్లాల్లో విజయనగరం, విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాలు, రెండో విడత 30.08.2025 నుంచి 4 జిల్లాలు చిత్తూరు,

మిగతా 2లో...

2

## టూరిజం హబ్‌గా జిల్లాను తీర్చిదిద్దుదాం..



## ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు

- ఎరువుల సరఫరాపై నిరంతర నిఘా..
- పక్కదోవకు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వివరాలు 2లో

(మొదటిపేజీ తరువాయి)

## 25 నుంచి ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డులు

కాకినాడ, గుంటూరు, ఏలూరు, మూడో విడత 06.09.2025 నుంచి 5 జిల్లాలు అనంతపురం, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, నాలుగో విడత 15.09.2025 నుంచి 8 జిల్లాలు బాపట్ల, పలనాడు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీ సత్య సాయి, కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ చేపట్టనున్నారన్నారు. గ్రామ/వార్డు స్థాయిలో యాప్ ఏర్పాటు చేసామని అందుబాటులో ఉంచారు... అంతేకాకుండా డాష్ బోర్డు ద్వారా స్మార్ట్ కార్డు వివరాలు కూడా చూడొచ్చన్నారు. వలస వెళ్లిన వారు నమోదు చేసుకున్న రేషన్ షాపు వద్దనే స్మార్ట్ కార్డు తీసుకోవాలని, ఇప్పటికే రేషన్ ను ఎక్కడైనా తీసుకునే విధంగా పోర్టబులిటీ చేయడం జరిగిందన్నారు. నాలుగు విడతల్లో పంపిణీ చేసేవిధంగా ప్లాన్ చేయడం జరిగిందని, ఏవిధమైన ఆలస్యం లేకుండా పంపిణీకి చర్యలు చేపట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ ఎక్స్ అఫీషియో సెక్రటరీ సౌరవ్ గౌర్ పాల్గొన్నారు.

## ప్లస్లో బాలికలకు పీడీఓడీ సమస్యలపై అవగాహన



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విద్యాలయం, కమ్యూనిటీ సైన్స్ కళాశాల, గుంటూరు లాం ఫామ్ విద్యార్థినిలు చల్లపల్లి మండల పరిధిలోని పురిటిగడ్డ జిల్లాపరిషత్ హైస్కూల్ ప్లస్లో బాలికలకు పీడీఓడీ సమస్యలపై అవగాహన నిర్వహించారు. పీసీఓడి సమస్యలపై ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పరిష్కారాలు సులభంగా అర్థమయ్యేలా కొన్ని దృశ్యసహాయాల ద్వారా అవగాహన కల్పించారు. పీసీఓడికి కారణాలు, లక్షణాలు, ప్రభావాలు, చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరంగా తెలియచేశారు. కార్యక్రమ నిర్వహణ పట్ల హైస్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాలు యూనివర్శిటీ విద్యార్థినిలను అభినందించారు.

## రెడ్డిగూడెంలో దోమల నివారణకు చర్యలు



**రెడ్డిగూడెం, ఆగస్టు 22, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో వర్షాకాలం కారణంగా దోమలు విస్తృతంగా ఉండడంతో దోమల నివారణకు పంచాయతీ కార్యదర్శి ఎస్.రామారావు శుక్రవారం దోమల మందును పిచికారి చేయించామని ఆయన తెలిపారు. ఈ దోమల మందును సాయంత్రం 6 గంటలకు ఫాగింగ్ మిషన్ తో పిచికారి చేయాలన్నారు. వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు మురుగు కాలవల్లో నీరు నిలవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాది రాణి, ఉప సర్పంచ్ కొండపల్లి బాబు, సొసైటీ సభ్యులు కాంతారావు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా చల్లపల్లి మండలం లక్ష్మీపురంలోని శ్రీ బాలా త్రిపుర సుందరీ సహిత లక్ష్మీనాంచారమ్మ అమ్మవారి ఆలయంలో మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఆచరించారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ శివ సుబ్రహ్మణ్యం మహిళలచే వరలక్ష్మి పూజలు చేయించారు. ఆలయ కమిటీ పెద్దలు దాలిపర్తి నారాయణరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహిళలు పెద్దఎత్తున పాల్గొని వ్రతాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

# ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు..



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** జిల్లాలో యూరియా, ఇతర ఎరువుల సరఫరాపై నిరంతర నిఘాతో అప్రమత్తంగా ఉండాలని.. పక్కదోవ పట్టేందుకు ఆస్కారం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎరువుల సరఫరాపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు. ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఎక్కడా పక్కదారి పట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంత్రివర్యులు, సీఎస్ దిశానిర్దేశం చేశారు. కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో మాట్లాడుతూ ఎరువులకు కొరత రాకుండా ప్రభుత్వం పటిష్ట ప్రణాళికలను అమలుచేస్తోంద న్నారు. ప్రత్యేక బృందాలు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని.. పరిశ్రమలు, రవాణా శాఖల అధికారులతోనూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. రైతులు అవసరం మేరకు మాత్రమే ఎరువులు తీసుకునేలా, నానో యూరియా, ఇతర నానో ఎరువులపైనా పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 4,786 మెట్రిక్ టన్నుల యూరియాతో పాటు డీఏపీ, ఎంవోపీ, ఎస్ఎస్పీ కాంప్లెక్స్.. ఇలా మొత్తం 21,374 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకే ఎరువులను సరైన విధంగా వినియోగించాలని, అవసరానికి మించి తీసుకోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎరువులు సరఫరాపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని, ఈ నంబర్ ను ఎరువులు దుకాణాలు, సొసైటీల వద్ద తప్పనిసరిగా ప్రదర్శించి, అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుదాం..



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** జిల్లాలో అత్యంత ప్రాచుర్యం పొందిన కొండపల్లి ఖిల్లా, భవానీ ద్వీపం, గాంధీ హిల్, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, మొగల్రాజపురం గుహలు, మూలపాడు బటర్‌ఫ్లై పార్కు వంటి పర్యాటక ప్రాంతాలతో పాటు కనకదుర్గమ్మ దేవాలయం, గుణదల మేరీమాత, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం, వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, జగ్గయ్యపేట సమీపంలోని తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం వంటి అనేక ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలను పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. కలెక్టరేట్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాకి గేట్‌వే అయిన ఎన్టీఆర్ జిల్లాలో పర్యాటకులు, సందర్శకుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు. రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి అనేక మంది విజయవాడ నగరానికి విచ్చేస్తున్న తరుణంలో పర్యాటక ప్రాంతాల్లో పర్యటించేలా పర్యాటకులను ఆకర్షించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలో పర్యాటక, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలను పర్యాటకులు సందర్శించేలా ప్రత్యేక టూర్ ప్యాకేజీలు అందుబాటులోకి తెచ్చేందుకు ఇప్పటికే చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భవానీ ద్వీపాన్ని పర్యాటకులతో పాటు నగరవాసులు సందర్శించేందుకు వీలుగా వారాంతాల్లో వినోద, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ వర్గాల్లో ప్రతిభను వెలికితీసే పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. రానున్న దసరా మహోత్సవాల్లో విజయవాడ ఉత్సవాన్ని నిర్వహించనున్నామని, ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలు విజయవాడ నగరానికి వన్నెతెచ్చే రీతిలో ఉంటాయన్నారు. విద్యలవాడ విజయవాడ నగరంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందడం ద్వారా జిల్లాను పర్యాటక హబ్‌గా మార్చేందుకు, పర్యాటక శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో కార్యాచరణను రూపొందించి ముందడుగు వేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప పాల్గొన్నారు.

# ఆయామ్మ మంద చిరంజీవి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు.

**రెండో రోజు ఆందోళన లో కుటుంబ సభ్యులు..**

**సమగ్ర విచారణ జరుపుతాం జిల్లా వైద్యాధికారిణి సు హాసిని**

**పోలీసులు, హాస్పటల్ అధికారులు డి ఎం హెచ్ ఓ ప్రజా ప్రతినిధుల చర్చలు జరుపుతుండగా హాస్పిటల్ పై దాడికి దిగిన నిరసనకారులు**

**పూర్తిస్థాయిలో పోలీసులకు సహకరించాలి : ఎస్సై సతీష్ కుమార్**

**జి కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొన్నేళ్లుగా పనిచేస్తూ అనుమానాస్పద స్థితీలో మిస్సింగ్ అయిన ఆయమ్మ మందా చిరంజీవి ఆచూకీ రెండు రోజులు కావస్తునప్పటికీ ఇంకా ఇంకాలభ్యం కాలేదు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక దళితులు కలసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున శుక్రవారం కూడా నిరసన వ్యక్తం చేస్తు నే న్నారు. స్థానిక వైద్యాధికారిణి కె ప్రసన్న రాణి ఫిర్యాదు మేరకు ఎన్టీఆర్ జిల్లా వైద్యాధికారిని సుహాసిని ఇతర అధికారులు కలసి స్థానిక పోలీసులు సమక్షంలో మంద చిరంజీవి కుటుంబ సభ్యుల నుంచి వివిధ కోణాల్లో రాతపూర్వకంగా ఫిర్యాదులను సేకరించారు. తమ అమ్మగారైన చిరంజీవి మిస్సింగ్ అవ్వటానికి ప్రధాన కారణం స్థానిక ఆసుపత్రిలో యు డి సి గా పనిచేస్తున్న శ్రీనివాసరావు వేధింపుల వల్లనే అంటూ ఆమె మానసికంగా కృంగిపోయి డ్యూటీ ముగించుకొని గురువారం ఉదయం మిస్సింగ్ అయినట్లు చివరిసారిగా ఆమె తమకు ఫోన్ చేసి తనను వెతకొద్దంటూ మాట్లాడి ఫోను స్విచ్ ఆఫ్ చేసిందని ఆమె భర్త మంద ఏసుదాసు అధికారులకు వివరించారు. దీనికి ప్రధాన కారణం యు డి సి శ్రీనివాసరావు ను ఉద్యోగం నుండి సస్పెండ్ చేసి, ఆయనను అరెస్టు చేయాలని ఆమె కుటుంబ సభ్యులు కుమార్తె రజిని, కుమారుడు రాజా, భర్త ఏసుదాసులు అధికారులకు మొరపెట్టుకున్నారు.





స్థానిక ఆసుపత్రి వద్ద చేస్తున్న నిరసనను విరమించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పోలీసులు వారికి చెప్పినప్పటికీ వినలేదు. కొద్దిసేపు నిరసనకారులకు ఆరోగ్య శాఖ అధికారులకు పోలీసుల కు మధ్య ఘర్షణ వాతావరణం జరిగింది. ఆ సమయంలో కొందరు ఆకతాయిలు ఆసుపత్రికి సంబంధించిన మీటింగ్ హాలు, వైద్యాధికారిని గది కి సంబంధించిన అద్దాలను రాళ్లతో పగలగొట్టారు. దీంతో వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు ఆందోళన చెందారు. తాము మంద చిరంజీవి కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని సహకరించాలని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని అందుకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు సహకరించాలని వైద్యాధికారిణి సుహాసిని కోరారు. పోలీసులకు పూర్తిస్థాయిలో కుటుంబ సభ్యులు బంధువులు సహకరిస్తే ఆయమ్మ చిరంజీవి సమస్య పరిష్కారం అవుతుందని దయచేసి సహకారించాలని,తమతో ఉండి తమకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్సై కే సతీష్ కుమార్ వారిని కోరారు. గత రెండు రోజుల నుండి రెడ్డిగూడెం , మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, విజయవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సిసి ఫుటేజీలను పరిశీలించా మని తమ ప్రయత్నాలు చేస్తున్నామని ఎస్సై సతీష్ కుమార్ అధికారులకు బాధితులకు తెలిపారు. ఎస్సై సూచన మేరకు ఆయమ్మ చిరంజీవి కుటుంబ సభ్యులు బంధువులు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని వారు చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా స్థానిక ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, గ్రామ సర్పంచ్ మండల అరుణ,సొసైటీ ప్రెసిడెంట్ పజ్జూరు శ్రీనివాసరావు, వేములకొండ రాంబాబులు మంద చిరంజీవి కుటుంబ సభ్యులను బంధువులను వారు ఓదార్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే నిజమైన సంపద



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** మనిషికి నిజమైన సంపద సంపూర్ణమైన ఆరోగ్యమేనని, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి ప్రతి ఒక్కరూ వారి వంతు సహాయం అందించాలని గద్దె క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 12వ డివిజన్ గణేష్ రోడ్డు కు చెందిన నడింపల్లి తిరుపతిరాజు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అతనికి అవసరమైన ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్ ను రూ. 70 వేలతో కొనుగోలు చేసి గద్దె క్రాంతి కుమార్ ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ సంపన్నులు సమాజంలోని అట్టడుగు వర్గాలకు అండగా నిలవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం నెరవేర్చే క్రమంలో దాతలు తమ వంతు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. పేదల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సేవలందిస్తుందన్నారు. ఎన్టీఆర్ ఉచిత వైద్య సేవ ద్వారా పేదల ఆరోగ్య రక్షణకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. సొంత డబ్బులతో వైద్యం చేయించుకుని అప్పుల ఊబిలోకి కూరుకుపోయిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రియంబర్స్మెంట్ అందచేసి వారిని ఆర్థిక ఇబ్బందుల నుంచి ఉపశమనం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాయన సత్యనారాయణ, అబ్దుల్ ఖరీమ్, మాదాల చిన్నతల్లి, బొర్రా బాలు, కోడె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం

**నాగాయలంక ఆగస్టు 22 మేజర్ న్యూస్:** నాగాయలంక షిరిడి సాయిబాబా దేవస్థాన సమీపంలో స్వర్గీయ మండలి వెంకట కృష్ణా రావుకి శతజయంతి ఉత్సవాలలో భాగంగా,మండలి వెంకట కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి, భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి, కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు దీవి సీమ ప్రాంత మండలి అభిమానులు, కూటమి నాయకులు, పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపినారు. కృష్ణాజిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు. ఆదినారాయణ రావు కృష్ణారావు విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి నారు. దివ్య సీమ గాంధీ, దీవి సీమ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం మండలి. వెంకట క్రిష్ణరావుగారికి,మాతృభాషపై మమకారంతో భాష పట్ల అభిమానము తో తెలుగుజాతి దేశ విదేశాలలో ఉన్న తెలుగువారిని అందరినీ ఏకతాటిపై తీసుకొని వచ్చి కృషి చేసినందుకు గాను మన అధికార భాష తెలుగు అని సంఘాలు ఏర్పరిచి మాతృభాషపై మమకారము తో చేసిన సేవలకు గాను,1977 దివిసీమ ఉప్పెన సందర్భంగా చేసిన సేవలకు గాను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఇరువురు తెలుగు అధికార భాషా సంఘానికి మండలి. వెంకట కృష్ణారావు అధికార భాషా కమిషనర్ గా నామకరణంగా అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు గాను దీవిసీమ ప్రాంత ప్రజలు ఉత్సాహముగా ఆప్యాయతగా కలిసి ఉంటే కలదు సుఖం, అంటూ ఒకరికి ఒకరు మిఠాయిలు పంచుకున్నారు. కూటమి నాయకులు అందరు కలిసి, (బ్రహ్మ. విష్ణు.మహేశ్వరులు) మేలిసి, ప్రజలకు కావాల్సిన సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటే,కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ దేశ ప్రజలు, మద్దతుగా దీవెనలు అందుతాయని,కుల మతాలకు అతీతంగా ప్రజలు మద్దతు ఇ స్తారని తెలిపినారు.



ఈ కార్యక్రమానికి నాగాయలంక చుట్టుపక్కల ప్రాంత ప్రజలు,భారతీయ జనతా పార్టీ నాగాయలంక మండల పార్టీ,ప్రెసిడెంట్,గుడివాక.శివాజీ,డీసీ చైర్మన్ బండ్రెడ్డి.నాగ మల్లికార్జునరావు తెలుగుదేశం జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు, తలశిల. స్వర్ణలత నాగాయలంక మండల పార్టీ అధ్యక్షుడు మెండు .లక్ష్మణ రావు (చంటి) మార్కెటింగ్ యార్డ్ చైర్పన్ ఉప్పల. ప్రసాద్,షేక్.జానీ, బావ దేవరపల్లి సర్పంచ్ మండలి.ఉదయ భాస్కర్ రేమాల. బాబురావు, మాది వాడ. అర్జున్ రావు,జన సేన సెంట్రల్ ఆంధ్ర జోన్ సభ్యులు,బండ్రెడ్డి. మల్లికార్జున్, నాగాయలంక సర్పంచ్ కైతే పల్లి.అంకాలు, పి ఎ సిఎస్ సభ్యులు తాడేపల్లి పాపారావు బండ్రెడ్డి శ్రీను, వక్క పట్ల వారి పాలెం సర్పంచ్ అంబటి శ్యాంప్రసాద్, మర్రి పాలెం మాజీ సర్పంచ్ బండ్రెడ్డి బోసు, గుడివాక. శివరావు, తలశిల శివరామకృష్ణ, తలశిల శివశంకర్, భాషాభిమానులు పెద్దలు కూటమి నాయకులు విచ్చేసినారు.

# మనం తలచుకుంటే వ్యర్థాలు విలువైన ఉత్పత్తులుగా మార్చొచ్చు



**విజయవాడ మేజర్ న్యూస్ :** మనం తలచుకుంటే వ్యర్థాలను రీసైక్లింగ్, పునర్వినియోగం, సృజనాత్మక మార్పుల ద్వారా విలువైన ఉత్పత్తులుగా మార్చొచ్చు. ఆ దిశగా అడుగులు వేస్తే పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది 'ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డా. పి. క్రిష్ణయ్య అన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమలూ, వ్యవసాయ రంగం, పశుసంవర్ధక శాఖ, మత్స్య తదితర రంగాల నుంచి వచ్చే వ్యర్థాలను నిరుపయోగంగా నేలపాలు చేయకుండా... సందప సృష్టించే వనరుగా భావించాలని ఆకాంక్షించారు. ఆ వనరులు వినియోగించుకుని ఉపాధిని పెంచుకుంటూ ఆర్థికంగా ఎదిగేందుకు మంచి అవకాశాలు ఎలా కల్పించాలనే ఉద్దేశంతో- వివిధ రంగాలకు సంబంధించిన వ్యర్థాలు ఎంత వస్తున్నాయి? వాటిని ఎలా వాడుతున్నారు? ఏ విధంగా పునర్వినియోగంలోకి తీసుకురావాలి? కొత్తగా ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పాలి? తద్వారా పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవచ్చు అనే అంశం పైన విజయవాడలోని కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం వర్క్ షాపు జరిగింది. పీసీబీ ఛైర్మన్ డా.పి.క్రిష్ణయ్య, మెంబర్ సెక్రటరీ ఐ.ఎఫ్.ఎస్ శరవణన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ, పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ తోపాటు వ్యవసాయ శాఖ ఇతర ఉన్నతాధికారులూ, విశ్వవిద్యాలయాల ఉపకులపతులూ హాజరయ్యారు. వ్యవసాయం, ఆక్వా, పాడి పరిశ్రమ, పౌల్ట్రీ తదితర రంగాల్లో ఏ మేరకు వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి, వాటిని ఎలా నిర్వహిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయో వివరించారు పీసీబీ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఎం. రాజశేఖర్. వర్క్ షాపులో పాల్గొన్న నిపుణులూ తమ తమ రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను చర్చించడంతోపాటు తగిన సూచనలు చేశారు. గ్రామ స్థాయిలో వ్యర్థాలకు అడ్డు కట్ట వేయడంతోపాటు ఆయా రంగాల్లో మెరుగైన రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుతో- అటు వ్యర్థాల భారం తగ్గుంది. ఇటు ఉపాధి అవకాశాలూ మెరుగై ఆర్థిక వనరులు సమకూరుతాయని వారంతా తెలియజేశారు. ఈ సందర్భంగా పీసీబీ ఛైర్మన్ క్రిష్ణయ్య మాట్లాడుతూ...'మంత్రివర్గ సమావేశంలో ఆమోదం పొందిన రీసైక్లింగ్ పాలసీ ద్వారా పర్యావరణ అనుకూల పరిశ్రమలు ఎక్కువగా వస్తాయి. రీసైక్లింగ్ కు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వటం ద్వారా అనుబంధ పరిశ్రమలు రాష్ట్రంలో ఎక్కువగా పెట్టేందుకు అవకాశం ఏర్పడుతుంది' అన్నారు. అంతేకాక, వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులను అవలంబించడంలో భాగంగా మల్చింగ్ ఫిల్మ్, డ్రిప్ ఇరిగేషన్ లో సన్నటి ప్లాస్టిక్ పైపులు, మత్స్య రంగంలో మత్స్యకారులు వాడని వలలు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలు, హార్టికల్చర్ లో ప్లాస్టిక్ తో రూపొందించిన షేడ్ నెట్ల వాడకం వల్ల నేల తల్లికి ఎంతో హాని జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాటి తయారీలో ప్రత్యామ్నాయ మార్గాలను అవలంబించాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ వారి ఆధ్వర్యంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి జరిగిన వివిధ పరీక్షల యందు ఉత్తీర్ణత పొంది ఉద్యోగాన్ని సాధించిన అభ్యర్థులందరికీ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఆధ్వర్యంలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కృష్ణా జిల్లా పోలీస్ మైదానంలో శారీరక దేహదారుఢ్య పరీక్షలలో పాసై, తుదిరాత పరీక్షలలో ఉద్యోగానికి అర్హత సాధించి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అభ్యర్థుల యొక్క సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ కార్యక్రమం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆర్ గంగాధరరావు అభ్యర్థుల విద్యార్హతలు,క్రీడా సర్టిఫికేట్లు, కేటగిరీకి సంబంధించిన ధ్రువపత్రాలు సహా అన్ని అవసరమైన పత్రాలను సక్రమంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్ ఉద్యోగ జీవితానికి ఈ ధ్రువపత్రాల పరిశీలన అత్యంత ముఖ్యమని, పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగుతున్నదన్నారు. అలాగే కానిస్టేబుల్ పదవికి ఎంపికైన అభ్యర్థులు భవిష్యత్తులో క్రమశిక్షణ, నిబద్ధతతో ప్రజాసేవ చేయాలని ఎస్పీ ఆర్ గంగాధరరావు సూచించారు.ఈ వెరిఫికేషన్ కార్యక్రమం ఈ నెల 25, 26 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని కావున అభ్యర్థులంతా గమనించి కృష్ణాజిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో ఫిజికల్ ఈవెంట్స్‌లో పాల్గొని ఉత్తీర్ణత సాధించిన వారంతా హాజరుకావాలని తెలిపారు.

## రక్తదానం నేత్రదానం ప్రజలకు అందించిన ఆపద్బాంధవుడు చిరంజీవి



**కంచికచర్ల ఆగస్టు 22 మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న వారికి రక్తదానం, నేత్రదానం అందించి అందరికీ ఆపద్బాంధవుడైన మెగాస్టార్ చిరంజీవి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని పట్టణవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ఆకాంక్షించారు. స్థానిక బావన థియేటర్ సెంటర్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి శ్రీనివాసరావు(324) కార్యాలయం వద్ద చిరంజీవి అభిమానులతో కలిసి సురేష్ ఆయన 70వ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నేటి యువత చిరంజీవిని ఆదర్శంగా తీసుకొని సమాజంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మెగాస్టార్ చిరంజీవి సమాజానికి చేసిన, చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకొని సమాజసేవ కోసం యువత ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సినిమా పరిశ్రమంలో ఎటువంటి వెన్ను దన్ను లేకపోయినప్పటికిని స్వశక్తితో అడుగుపెట్టి స్వయంకృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించారని అన్నారు. నటుడు గానే కాకుండా సేవా కార్యక్రమాలతో ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. బ్లడ్ బ్యాంకు ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఎంతో మందికి రక్తదానం అందించి ప్రాణాలు నిలిపారు అన్నారు. మెగాస్టార్ చిరంజీవి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా అందంగా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని అభిలాషించారు. అనంతరం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు కేకు కట్ చేసి అభిమానులకు పంచారు ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు



**రెడ్డిగూడెం, ఆగస్టు 22, మేజర్ న్యూస్:** శ్రావణమాసం శుక్రవారం పురస్కరించుకొని మండల కేంద్రమైన రెడ్డిగూడెంలోని అంకమ్మ తల్లి ఆలయంలో సామూహిక కుంకుమ పూజలను. అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చింతలపాటి పవన్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. భక్తులు,లలితా సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన చేశారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కుంకుమ పూజలో పాల్గొన్నారు,ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు పూజలు నిర్వహించారు.

## గుడ్లవల్లేరు మండల టీడీపీ రారాజు 'కొసరాజు'



**గుడ్లవల్లేరు ఆగస్టు 22 మేజర్ న్యూస్ :** రాజులు కిరీటాలు ధరిస్తారు కానీ, గుడ్లవల్లేరు మండల టీడీపీకి తానే కీర్తికిరీటమై నిలచిన రారాజు కొసరాజు. గుడ్లవల్లేరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కొసరాజు బాపయ్య చౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల టీడీపీ పగ్గాలు చేపట్టిన బాపయ్య చౌదరి తనకు తానే సాటి లేరెవ్వరు తనకంటే మేటి అని నిరూపించి చూపారు. రాజకీయ చైతన్యం కలిగిన గుడ్లవల్లేరు మండలంలో కొసరాజు బాపయ్య చౌదరి టీడీపీని భుజస్కంధాలపై మోస్తూ విజయబావుటాలు ఎగుర వేశారు. బలం, బలగంతో సర్వసైన్యాధ్యక్షుడిలా పార్టీకి సర్వం తానై నిలిచారు. కొత్త పుంతలు తొక్కుతున్న తెరచాటు రాజకీయాలు నచ్చని కొసరాజు బాపయ్య చౌదరి మండల టీడీపీ పగ్గాలు చేపట్టేందుకు నిరాకరించారు. బాపయ్య చౌదరి దిశానిర్దేశం లేక గుడ్లవల్లేరు మండల పార్టీ నిస్తేజమైందనడంలో సందేహంలేదు. దీంతో ఎంఎల్‌ఏ వెనిగండ్ల రాము మండల టీడీపీ కమిటీ ఏర్పాటు చేయాలంటూ కొసరాజు బాపయ్య చౌదరిని కోరడంతో, ఇద్దరూ చేయి చేయి కలిపారు. దీంతో మండలంలోని గ్రామ పార్టీల అధ్యక్షులందరూ గురువారం సమావేశమై తమ నాయకుడు కొసరాజు బాపయ్య చౌదరే నంటూ మండల పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తన జీవితాంతంవరకు గుడ్లవల్లేరు మండలంలోను, గుడివాడ నియోజకవర్గంలోను టీడీపీ జెండా రెపరెపలాడుతుందని కొసరాజు బాపయ్య చౌదరి ఉద్ఘాటించారు..

## రోడ్డు ప్రమాదంలో పసి బాలుడు మృతి ఇద్దరుకు గాయాలు









**కంచికచర్ల ఆగస్టు 22 మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో మూడు నెలల పసి బాలుడు మృతి చెంది, ఇద్దరుకు గాయాలైన ఘటన శుక్రవారం మధ్యాహ్నం కీసర గ్రామంలో చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం ప్రకారం విజయవాడకు చెందిన నాగ బ్రిన్, చైతన్య(20) ఆమె పసిబాబు ఆర్విక్ ను కీసర గ్రామానికి చెందిన గారపాటి రేణుక పెద్దమ్మ వాళ్ళ ఇంటికి వెళ్లేందుకు శుక్రవారం టోల్ ప్లాజా వద్ద దిగింది. టోల్ ప్లాజా నుండి తెలిసిన వారి ద్విచక్ర వాహనం ఎక్కి పెద్దమ్మ వాళ్ళ ఇంటికి వెళుతుండగా హైదరాబాద్ వెళుతున్న లారీ ద్విచక్ర వాహనాన్ని వెనుక ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆర్విక్ సంఘటనా స్థలంలోనే మృతి చెందగా చైతన్య, శ్రీరామూర్తులకు బలంగా గాయాలయ్యాయి. గాయాలైన వారిని టోల్ ప్లాజా అంబులెన్స్ లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై విశ్వనాథ్ సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎన్.ఎస్.పి కాల్వ పూడికతీత పనులకు శంకుస్థాపన



**నందిగామ, ఆగస్టు 22, మేజర్ న్యూస్:** పట్టణంలోని కెవిఆర్ కాలేజ్ కాల్వకట్ట వద్ద నుంచి నేషనల్ హైవే 65 వరకు గల ఎన్ఎస్పి (నిర్దిష్ట సిల్ట్) కాల్వ పూడికతీత పనులను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, డిసి చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, కూటమి నేతలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రారంభోత్సవంలో తంగిరాల సౌమ్య కొబ్బరికాయ కొట్టి, కాల్వ పూడికతీత పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “నందిగామ పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎన్ఎస్పి కాల్వలో పూడికతీత పనులు పూర్తయితే, వర్షాకాలంలో నీటి పారుదల సమస్యలు తీరి, పట్టణంలో వరదలు నివారించబడతాయి. ఈ పనులు స్థానిక ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి,” అని అన్నారు. ఈ ప్రాజెక్టు కింద, కెవిఆర్ కాలేజ్ కాల్వకట్ట నుంచి నేషనల్ హైవే 65 వరకు గల కాల్వలో సిల్ట్, ఇతర అవాంఛనీయ పదార్థాలను తొలగించి, నీటి ప్రవాహాన్ని సుగమం చేయడం జరుగుతుంది. ఈ పనులు పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వర్షపు నీటి నిర్వహణను మెరుగుపరుస్తాయని అధికారులు తెలిపారు.

# చిరంజీవి యువత ఆధ్వర్యంలో ఆయుష్ హోమం



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మోపిదేవిలో శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విచ్చేశారు. ముందుగా మోపిదేవిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాదరావు, వేద పండితులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ స్వామివారి నాగపుట్టలో పాలు పోసి గర్భాలయంలో కొలువై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దర్శించుకుని మెగాస్టార్ చిరంజీవి పేరిట ప్రత్యేక పూజలు విశేష అభిషేకాలు జరిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాదును డిప్యూటీ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వేద పండితులు ఆశీర్వచనం అందించారు. అనంతరం టీటీడీ కళ్యాణ మండపంలో మోపిదేవి మండల చిరంజీవి యువత ఆధ్వర్యంలో చిరంజీవి పేరిట లోక కళ్యాణార్థం ఆయుష్ హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, జనసేన పార్టీ మోపిదేవి, చల్లపల్లి, కోడూరు మండలాల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, వోదగం విమల్ కృష్ణ, మర్రె గంగయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, డైరెక్టర్ కోలపల్లి శ్రీవర్మ, పీఏసీఎస్ చైర్మన్ బొందలపాటి వీరబాబు, సర్పంచ్ కనగాల వెంకటేశ్వరరావు, టీసీ అధ్యక్షులు ఇజ్జనేని శివాజీ, చిరంజీవి యువత జిల్లా నాయకులు అప్పికట్ల తారక మస్తాన్, బీజేపీ మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, జనసేన పార్టీ నాయకులు గుడివాక శివరావు, సిద్దినేని అశోక్ నాయుడు, బాదర్ల లోలాక్షు నాయుడు, మెరకనపల్లి నరేష్, కోసూరు నాగమల్లేశ్వరరావు, మత్తి వంశీకృష్ణ, జరుగు ఆదినారాయణ, కొండవీటి శ్రీనివాస్, కోసూరు శివాజీ, యడ్లపల్లి లక్ష్మణరావు, గంగిశెట్టి బాబూ రాజేంద్ర, గోళ్ళ శ్రీను, కూరేటి రాఘవ, కూరేటి జగన్, గరికపాటి కృష్ణప్రసాద్, తోట సోమశేఖర్, కోసూరు నవీన్, రేపల్లె నాగేంద్రబాబు, కామిశెట్టి శ్రీనివాస్, సురేష్, కోసూరు అన్వేష్ బాబు, బాచు శ్రీను, యర్రంశెట్టి సునీల్, చవాకుల సురేష్, అప్పికట్ల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి పథకంతో ఆటోవాలాలు రోడ్డున పడ్డాం..

**గుడ్లవల్లేరు ఆగస్టు 22 మేజర్ న్యూస్ :** స్త్రీ శక్తి పథకం ద్వారా తమ జీవనోపాధిని కోల్పోతున్నామని ఆటో కార్మికులు ఆందోళన చెందుతున్న గుడ్లవల్లేరు ఓం జీసస్ అల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పించడం వల్ల మహిళలు ఆటోలలో ప్రయాణించడం మానేశారని తద్వారా ఆటో కార్మికులు జీవన భృతి భారంగా ఉందని అన్నారు. గత 30 ఏళ్లుగా ఆటో నడుపుతూ కాలను గుణంగా ఎన్నో సమస్యలు వస్తున్నా తమ వృత్తిని నమ్ముకుని కుటుంబ జీవనాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రతి రెండు నెలలకు నిర్వహించే వాహనాల ఫిట్ నెస్ మండలానికి దగ్గర్లోని గుడివాడ ట్రాన్స్ పోర్ట్ కార్యాలయంలో అధికారులు పరిశీలించే వారని, మండలానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండు పాలెంలో ఈ చెకప్ విధానాన్ని ప్రవేశపెట్టారని అంతేకాక ఆటోలు కొత్త ఆటోలు లాగా ఉండాలని అలా లేకపోతే ఫిట్ నెస్ నిలుపుదల చేస్తామని అధికారులు తెలిపారని వివరించారు. ఈ విధానాల కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. నూటికి 99 శాతం ఆటో కార్మికులు ఆటోలను ఫైనాన్స్ పై లేదా బ్యాంకు లోన్ పై కొనుగోలు చేసి నడుపుతున్నామని తద్వారా నెలకి సుమారు 12 వేల రూపాయలు నెలసరి వాయిదా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇదేకాక ఆటో రిపేర్లు, మెయింటినెన్స్ నెలకు 8 వేల రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఇలాంటి ఇబ్బందులు పడుతున్న తరుణంలో కూటమి ప్రభుత్వం



ఉచిత బస్సు పథకం ద్వారా ఆటో కార్మికుల పరిస్థితి మరింత దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పరిశీలించి ఆటో కార్మికులకు తగు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం బోసు బొమ్మ సెంటర్, గుడ్లవల్లేరు పురవీధుల్లో ర్యాలీగా బయలుదేరి మండల తహశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తహశీల్దార్ బి.లోకరాజుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు గోట్రు కోటేశ్వరరావు, బోడపాటి జోషి, బి రాజ్ కుమార్, వంశీ,రాము, కొండ, కళ్యాణ రావు, శీరం రమేష్, జూరువరపు సురేష్ తదితర ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హక్కుల రికార్డును అందించే స్వమిత్వ పథకం

**పెడన, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతంలో సమగ్ర ఆస్తి ధ్రువీకరణ పరిష్కారాన్ని అందించడం స్వమిత్వ పథకం లక్ష్యం అని, జాగ్రత్తలు పాటిస్తూ సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి పెడన మండలం నేలకొండపల్లి, మడక గ్రామాలలో పర్యటించి స్వమిత్వ సర్వే పురోగతిని పరిశీలించారు.



తొలుత ఆయన మండలంలో నేలకొండపల్లి గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో స్వమిత్వ సర్వేకు సంబంధించి సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్లు, మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వేకు ముందు గ్రామసభలు నిర్వహించడంతో పాటు సంబంధిత ఇంటి యజమానికి నోటీసుల ద్వారా తెలియజేస్తున్నారా లేదా, సర్వేలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఆయన అధికారులు, సిబ్బందిని ఆరా తీశారు. ఈ క్రమంలో మడక గ్రామ సచివాలయమును సందర్శించి సర్వే పురోగతిని పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఖచ్చితమైన సరిహద్దులతో సర్వే చేపట్టాలని క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాటాడుతూ గ్రామ కంఠాల్లో ఇళ్లు, ఖాళీ స్థలాలపై ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించడం స్వమిత్వ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. నేలకొండపల్లి గ్రామంలో ఇదివరకే సర్వే నిర్వహించడం జరిగిందని, ఆ సమయంలో క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలు, అందుకు అనుసరించిన విధి విధానాలు గురించి సంబంధిత అధికారులు, సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నామనారు. తద్వారా మిగతా గ్రామాలలో జరిగే సర్వేకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పంచాయతీ అధికారి జె అరుణ, భూ రికార్డులు ల్యాండ్ సర్వే ఏడి జోషిలా, తహసిల్దార్ అనిల్ కుమార్, సర్వేయర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



### కెయూ ఇంజనీరింగ్ కళాశాలలో

## క్వాంటమ్ వ్యాలీ శిక్షణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో క్వాంటం వ్యాలీ నిపుణులచే క్వాంటమ్ హ్యాకతాన్ 2025 పేరుతో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుండి విద్యార్థులను ఎంపిక చేసి వారికి క్వాంటమ్ కంప్యూటింగ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా గురువారం కృష్ణా విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు క్వాంటం హ్యాకతాన్ శిక్షణా శిబిరం పేరుతో ఆన్ లైన్ పద్ధతిలో ఒక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్ విజయ్ కుమారి పర్యవేక్షణలో డా. సల్మా బేగం సమన్వయకర్తగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల నుండి దాదాపు 100 మంది సి ఎస్ ఈ, ఈసీఈ విద్యార్థులు పాలుపంచుకున్నారు.

## శ్రీరామ్ సాయి ప్రసాద్ జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ అన్నదానం



జగ్గయ్యపేట, ఆగస్టు 22, మేజర్ న్యూస్ : జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోదరుడు శ్రీరాం సాయి ప్రసాద్ జన్మదిన వేడుకలలో బారి అన్నదానం, 22,24, వార్డ్ అంగన్వాడి కేంద్రంలో పిల్లలు కు పలకలు, చాపలు పంపిణీ.జగ్గయ్యపేట ఆర్యవైశ్య సంఘంనాయకులు పెనుగొండ సతీష్, తొండెపు జగన్మో మోహన్ రావు ఆధ్వర్యంలో గోల్డ్ షాప్ సెంటర్‌లో బారి అన్నదానం శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు దేశం యువ నాయకులు శ్రీరాం చిన్నబాబు,మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ప్రముఖ ఆర్యవైశ్య పెనుగొండ సతీష్, తొండెపు జగన్మో మోహన్ రావు ఎన్టీఆర్ జిల్లా శ్రీ వాసవి సేవా సమితి గౌరవ అధ్యక్షుడు పేరూరి నరసింహారావు, జగ్గయ్యపేట మండల ఆర్యవైశ్య అధ్యక్షుడు బండారు రవి కుమార్,సగ్గుల పురుషోత్తం,కంభం పాటి మోహన్, పెనుగొండ రామకృష్ణ, కురివెళ్ళ వాసు, నోముల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జగ్గయ్యపేట వారి ఆధ్వర్యంలో ఈ రోజు 22, 24వార్డ్ లోలో గల అంగన్వాడి కేంద్రంలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోదరుడు శ్రీరాం సాయి ప్రసాద్ జన్మదిన వేడుకలు సందర్భంగా శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పేరూరి నరసింహారావు ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం లో పిల్లలకు పలకలు, చాపలు అందజేశారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు,ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పేరూరి నరసింహారావు, జిల్లా కార్యదర్శి పెనుగొండ రామకృష్ణ, జిల్లా కోశాధికారి కంభం పాటి రవి కుమార్.వార్డ్ కౌన్సిలర్ గొట్టి నాగరాజు, కురి వేళ్ళ వాసు, అంగన్వాడీ టీచర్ వై కనకలక్ష్మి సహాయకురాలు షేక్ అఖిల బేగం పాల్గొన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు...

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ప్రతిభ కలిగిన ఇంటర్మీడియట్ విద్యార్థులకు 2024,25 సంవత్సరానికి 4,50,000 ఆర్థిక సహాయాన్ని అందించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సంస్థ సేవలు ఆదర్శప్రాయం అని మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు.స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గత సంవత్సరం 45 మంది విద్యార్థులుకు 4,50,000 నేరుగా ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా సంస్థ ప్రతినిధులుకు అభినందన సభ జరిగింది.ప్రతి సంవత్సరం ఈ సంస్థ ఆధ్వర్యంలో కేవలం ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న మెరిట్ విద్యార్థులను,పేద విద్యార్థులను,తల్లి తండ్రి లేని విద్యార్థులను ఎంపిక చేసి ఆర్థిక సహాయం అందించడం వారికి ఎంతో వేసులపాటు కల్పిస్తున్నారని విజయవాడ స్టోర్ హెడ్ అర్జున్ అన్నారు. ప్రతి వ్యాపార సంస్థ తమ లాభంలో కొంత శాతం పేద విద్యార్థుల విద్య కోసం వినియోగించాలని అన్నారు. తగిన ఆర్థిక సహాయం లేకపోవడం వల్ల ఎందరో ప్రతిభ కలిగిన విద్యార్థినిలు తమ చదువును కొనసాగించలేకపోతున్నారని అది సమాజానికి మంచిది కాదని



మచిలీపట్నం స్టోర్ హెడ్ నస్వి అన్నారు.ప్రతి ఒక్కరు పేదరికంలో విద్యార్థుల ను ఎంపిక చేసుకొని చదివించి వారిని జీవితం నిలబెట్టాలని ప్రిన్సిపాల్ పీ. లక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరి బాబు, టీడీపీ నగర అధ్యక్షులు లోగిశెట్టి స్వామి,మాలబర్ మేనేజర్ లు ఖాసీం,మణికంత అధ్యాపకులు విజయశ్రీ, సాజిదా సుల్తానా,రమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా చిరంజీవి జన్మదిన వేడుకలు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రముఖ సినీ హీరో, పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను మైలవరం, వెల్వడం గ్రామాల్లో శుక్రవారం కన్నులపండు వగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. ముందుగా మైలవరంలో దివంగత నేత వంగవీటి మోహన్రంగా విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవని నమ్మిన మెగాస్టార్ చిరంజీవి బ్లడ్, ఐ బ్యాంక్‌ను స్థాపించి ఎంతో మందికి రక్తదానం, నేత్రదానం చేస్తున్నారన్నారు. సేవా కార్యక్రమాలకు మారుపేరుగా మెగా ఫ్యామిలీ నిలిచిందని కొనియాడారు. ఈకార్య క్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజ కవర్గ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మెగాస్టార్ చిరంజీవి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విధాల మార్క్ఫెడ్ అభివృద్ధికి కృషి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మార్క్ఫెడ్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని రాష్ట్ర మా ర్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు పేర్కొన్నారు. శుక్రవారం మార్క్ఫెడ్ చైర్మన్ నగరంలోని మార్క్ఫెడ్ కార్యాలయము, రైల్వే స్టేషన్ వద్ద గల మార్క్ఫెడ్ గో దాములను పరిశీలించారు. ఈ సం దర్భంగా మా ర్క్ఫెడ్ చైర్మన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మార్క్ఫెడ్ స్థితిగతులను తెలుసుకు నేందుకు జిల్లాల పర్యటన చేస్తున్నామని నిన్నటి రో జున మూడు జిల్లాల్లో పర్యటించామ న్నారు. మచిలీ పట్నంలో మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ కార్యాల యము, గోదాములను పరిశీలించామని, అవి చాలా పాత బడి శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. సుమారు 6 కోట్ల రూపాయల వ్యయంతో కొత్తవి నిర్మించడానికి బోర్డు నిర్ణయం తీసుకుందన్నారు. ఇందుకోసం టెం డర్లు పిలవడం జరుగుతుం దని, త్వరలో ఈ గోదా ములను తొలగిస్తామన్నారు. ఈ పాత గోదాములు పడగొట్టడానికి రేపు టెండర్లు పిలిచి కూలకొట్టడం మొదలు పెడతామన్నారు. ఇక్కడే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మార్క్ఫెడ్ ఆస్తులు ఎక్కడ ఉన్న వ్యాపార రీత్యా వినియోగంలోకి తేవడా నికి,లాభాల దిశగా మార్చడానికి ఏమి చేయాలో ఆలోచిస్తున్నామన్నారు దీంతో పాటు బొబ్బిలిలో కూడా ఒక ప్రదేశం ఉం దని గత ప్రభుత్వం మార్క్ఫెడ్ స్థలా న్ని టిడ్కో ఇళ్లకు మార్చడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం వచ్చాక పోరాటం చేసి తిరిగి ఆ భూమిని తీసు కున్నామన్నారు. ఆ స్థలానికి ప్రహరీ నిర్మించడానికి టెండర్లు పిలుస్తున్నామన్నారు.అలాగే కడపలో కూ డా మార్క్ఫెడ్ స్థలానికి చుట్టూ ఉన్న వారు ఆక్రమ ణకు పాల్పడుతుంటే సర్వే చేయించి హద్దులు నిర్ణ యించి, ఆ స్థలానికి ప్రహరీ నిర్మించడానికి టెండర్లు పిలిచామన్నారు.గతంలో 2 సార్లు కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా పనిచేశానని, ఆ అనుభవంతో మార్క్ ఫెడ్ అభివృద్ధి పరచాలనే సదుద్దేశంతో ముందుకు సాగుతున్నానన్నారు.త్వరలో పాత గోదాముల స్థానం లో కొత్త గోదాములు నిర్మించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఇంకా మిగతా జిల్లాల్లో కూడా తిరిగి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కృష్ణా జిల్లాలో ఇప్పటివరకు 160 ప్రాథ మిక వ్యవసాయ పరపతి సొసైటీ పి.ఏ.సి. ఎస్‌ల ద్వారా 12,627 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేశామన్నారు. అలాగే రైతు సేవ కేంద్రాల ద్వారా 392 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశా మన్నారు.జిల్లాలో ప్రధానంగా మార్క్ఫె డ్ ద్వారా ఎరువులు సరఫరా చేయడం జరు గుతుందన్నారు. గత సంవత్సరం ఆగస్టు నాటికి పి ఏ సి ఎస్ లు, రైతు సేవ కేంద్రాల ద్వారా 8,307 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా ఉండటానికి ముమ్మరంగా కృషిచేస్తున్నామన్నారు.ఈ పర్యటనలో మార్క్ఫెడ్ చైర్మన్ వెంట మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ మురళీ కిషోర్, డి ఈ ఈ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ముడా చైర్మన్ పదవికి మట్టా ప్రసాద్ రాజీనామా



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం అర్బన్ డవలప్మెంట్ అథారిటీ (ముడా) చైర్మన్ మట్టా ప్రసాద్ తన పదవికి రాజీనామా చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయన నియమితుల య్యారు. ఒక వ్యక్తి రెండు పదవుల్లో కొనసాగరా దన్న పార్టీ సిద్ధాంతం ప్రకారం ఆయన ముడా చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పొత్తులో భాగంగా మట్టా ప్రసాద్ ను ముడా చైర్మన్ పదవి వరించిన సంగతి తెలిసిందే.

## శ్రావణమాసంలో శ్రీకొండలమ్మ దర్శనంలో భక్తులు



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ ఆగస్టు 22 :** కృష్ణా జిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన ములో శ్రావణ మాసము 5 వ శుక్రవారం ఆగుట వలన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయము గం.5-30 ని. లకు శ్రీ అమ్మవార్లకు పంచామృత అభిషేకములు అనంతరం సహస్రనామ కుంకుమార్చన నీరాజ న మంత్ర పుష్పములు ఆనంతరము ప్రసాద వితరణ జరిగినది. సాయంత్రం సాయంకాలార్చన ఆనంతరము పంచహారతలు, నక్షత్ర హారతి, నాగ హారతి, పంచ దీప హారతి, నాగ హారతి, సింహా హారతి, కుంభ హారతి,కర్పూర హా రతి ఆనంతరం నీరాజన మంత్ర పుష్పములు జరిగినవి. అని ఆలయ కార్య నిర్వహణాధికారి ఆకుల కొండల రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## 130వ సవరణ బిల్లు ప్రజాస్వామ్యానికి మరణ శాసనం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఈ 130వ సవరణ బిల్లు ప్రజాస్వా మ్యానికి మరణ శాసనం అని కాంగ్రెస్ పార్టీ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి కొడమంచిలి చంద్ర శేఖర్ పేర్కొన్నారు.ప్రజా ప్రతినిధులు ఎవారైనా 30 రోజులు రిమాండ్‌లో ఉంటే వారి పదవిని కోల్పోతా రు నేరం నిరూపణ అయ్యాక కాదు,కేవలం కేసు నమోదు చేస్తే చాలు,ఇది కేవలం ప్రతి పక్షాలను అణచివేతకు హస్త్రం గా ఉంటుంది కంటి తడుపు కోసం ప్రధానిపై కూడా వర్తిస్తుంది అనడం మోసం ప్రధానిని నియంత్రణ చేసే శక్తివంతులు ఎవరూ లేరు స్వతంత్రముగా పనిచెయ్యల్చిన ఎనికల కమిషన్ ఆఫ్ ఇండియా కుడా ప్రభుత్వానికి అనుకూలంగా మారింది.మనకి నచ్చని ముఖ్యమంత్రులు ప్రతి పక్ష నేతలు ఎవరైనా,కేవలం ఒక కేసుతో చాలు ప్రజలు ఓటుతో వచ్చిన ప్రభుత్వాలను కూలగొట్టడానికి ఈ బిల్లు ఒక వ్యూహంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు రాబోతుంది అన్ని కొడమంచిలి చంద్రశేఖర్ అన్నారు. ఈ బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీలో కూడా వ్యతిరేకించి భారత ప్రజాస్వామ్యని కాపాడాలని కోరారు.

## శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బచ్చుపేటలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూ హిక వరలక్ష్మి వ్రతాలు ఆఖరి శు క్రవారం శ్రావణమాసం సంద ర్భంగా నిర్వహించారు.400 మం ది సుహాసినిలతో ముక్తేవి శశికాంత్ బ్రహ్మోత్సవంలో వరలక్ష్మీ వ్రతం నిర్వ హించి హారతులు ఇచ్చారు.ఆలయ కార్యనిర్వహణాధికారి గోవాడ వెంకట కృష్ణారావు,ఆలయ చైర్మన్ ముక్తేవి రవికాంత్ పర్యవేక్షించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు.

## రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కుంకుమ పూజలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మెయిన్ రోడ్డులోని రాబర్ట్ సన్ పేటలో వేంచేసి ఉన్న శ్రీరామ లింగేశ్వర దేవస్థానం లో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా సువాసినిలచే కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకలో బ్రహ్మోత్సవంలో నిర్వహించగా వందలాదిమంది మహిళా భక్తులు పాల్గొన్నారు.ఆలయ కార్య నిర్వహణ అధికారి సమ్మెట ఆంజనేయస్వామి పర్యవేక్షించారు.

# స్క్రీన్ అవార్డ్స్ 2025: యూట్యూబ్‌తో డిజిటల్‌లో ఒక సాంస్కృతిక మైలురాయి

**విజయవాడ, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని సినిమా, కథల యొక్క అత్యంత ప్రసిద్ధ వేడుకలలో ఒకటైన స్క్రీన్ అవార్డ్స్ 2025 యొక్క ధైర్యమైన పునఃరూపకల్పనను యూట్యూబ్ లో ఆవిష్కరించడానికి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ గర్వంగా ఉంది. ఇది మరొక అవార్డుల కార్యక్రమం మాత్రమే కాదు. స్క్రీన్ అవార్డ్స్ 2025 సంపాదకీయ విశ్వసనీయత, సాంస్కృతిక వారసత్వం, డిజిటల్ పరిధి యొక్క శక్తివంతమైన సమ్మేళనాన్ని సూచిస్తుంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ యొక్క జర్నలిజం-ఫస్ట్ ఎథోస్ మద్దతుతో, అవార్డులు సమగ్రత, యోగ్యత ద్వారా నిర్వచించబడతాయి. విజేతలను స్క్రీన్ అకాడమీ ఎంపిక చేస్తుంది – నిజమైన శ్రేష్ఠతను గుర్తించడానికి కట్టుబడి ఉన్న ప్రశంసలు పొందిన చిత్రనిర్మాతలు, కళాకారులు, సాంస్కృతిక స్వరాల స్వతంత్ర, లాభాపేక్షలేని సంస్థ. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ గోయెంకా ఇలా అన్నారు: "భారతీయ సినిమా కలెక్షన్లకు మించి సృజనాత్మకతను జరుపుకునే వేదికకు అర్హమైనది. మన కథకులు 1.4 బిలియన్ కలలను కలిగి ఉన్నారు – సంప్రదాయంలో పాతుకుపోయి ఉత్తేజకరమైన భవిష్యత్తు వైపు పరుగెత్తుతున్నారు. ఈ అవార్డు ఆ స్ఫూర్తిని గౌరవిస్తుంది, భారతదేశపు అత్యంత ధైర్యమైన, అత్యంత అసలైన స్వరాలను హైలైట్ చేస్తుంది. ఈ ప్రయత్నం పట్ల యూట్యూబ్ మా ఉత్సాహాన్ని పంచుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది." కంటెంట్, ఫార్మాట్‌కు డిజిటల్-ఫస్ట్ విధానాన్ని తీసుకొని, స్క్రీన్ అవార్డులు యూట్యూబ్లో ప్రసారం చేయబడతాయి – ప్రపంచ ప్రేక్షకులకు బహిరంగ ప్రాప్యతను అందిస్తాయి. మొట్టమొదటిసారిగా, బాలీవుడ్ యొక్క అతిపెద్ద తారలు యూట్యూబ్ యొక్క అత్యంత ప్రభావవంతమైన సృష్టికర్తలతో స్పాట్‌లైట్‌ను పంచుకుంటారు, వారు ఈ మూడు నెలల పాటు జరిగే ఉత్సవంలో ప్రతి దశలో అల్లుకుంటారు –





రెడ్ కార్పెట్, తెరవెనుక కంటెంట్ నుండి సృష్టికర్త నేతృత్వంలోని కథ చెప్పడం, అభిమానుల నిశ్చితార్థం వరకు. ఈ డిజిటల్-ఫస్ట్ విధానం ప్రేక్షకులు వినోదాన్ని ఎలా వినియోగిస్తారనే దానిలో ప్రాథమిక మార్పును ప్రతిబింబిస్తుంది, పెరుగుతున్న ఇంటర్నెట్ వ్యాప్తి, కనెక్టెడ్ టీవీలలో (సీటీవీ) వేగవంతమైన వృద్ధి, పెరుగుతున్న మొబైల్ వినియోగంతో సహా భారతదేశ వినోద ప్రకృతి దృశ్యంలో ముఖ్యమైన ధోరణుల ద్వారా ఇది జరుగుతుంది. నిజానికి, సీటీవీ గత ఐదు సంవత్సరాలుగా భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్క్రీన్‌గా ఉంది, ఇది ప్రతి స్క్రీన్‌లో, ప్రతి ఫార్మాట్‌లో ప్రీమియం కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ప్లాట్‌ఫామ్ యొక్క ప్రత్యేక స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఇది సినిమా యొక్క గొప్పతనాన్ని డిజిటల్ కథ చెప్పడం యొక్క సాన్నిహిత్యం, తక్షణంతో కలిపిస్తుంది – తరాలను, ప్లాట్‌ఫారమ్‌లను, కమ్యూనిటీలను వారధి చేస్తుంది. సహకారం గురించి మాట్లాడుతూ, యూట్యూబ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గుంజన్ సోని ఇలా అన్నారు: "స్క్రీన్ అవార్డులకు డిజిటల్ హోమ్‌గా ఉండటం, దాని తదుపరి అధ్యాయానికి ఒక సాంస్కృతిక చిహ్నాన్ని తీసుకురావడం మాకు చాలా ఆనందంగా ఉంది. బిలియన్ల మంది అభిమానులు వారు ఇష్టపడే వినోదంతో కనెక్ట్ అయ్యే ప్రదేశం యూట్యూబ్,, వారు సినిమా యొక్క అతిపెద్ద రాత్రులలో ఒకదాన్ని లీనమయ్యే విధంగా అనుభవించడానికి మేము సంతోషిస్తున్నాము. బాలీవుడ్ యొక్క అతిపెద్ద స్టార్‌లను యూట్యూబ్ యొక్క అత్యంత ప్రభావవంతమైన సృష్టికర్తలతో అనుసంధానించడం ద్వారా, మేము ఒక ఐకానిక్ ఈవెంట్ కోసం నిమగ్నమైన కమ్యూనిటీని నిర్మిస్తున్నాము, అభిమానుల శక్తిని అన్‌లాక్ చేస్తున్నాము." భారతదేశం, ప్రపంచవ్యాప్తంగా అసమానమైన పరిధితో, యూట్యూబ్ స్క్రీన్ అవార్డులకు అనువైన నిలయం. కామ్‌స్కోర్ ప్రకారం, భారతదేశంలోని 18 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల ఐదుగురు ఇంటర్నెట్ వినియోగదారులలో నలుగురికి యూట్యూబ్ చేరువైంది, అయితే ఈ ప్లాట్‌ఫామ్‌లోని వినోద వీడియోలు 2024లో ప్రపంచవ్యాప్తంగా 7.5 బిలియన్లకు పైగా రోజువారీ వీక్షణలను సృష్టించాయి. ఈ ప్రకటనకు అదనంగా, స్క్రీన్ అవార్డ్స్ క్యూరేటర్ ప్రియాంక సిన్హా ఝా ఇలా అన్నారు: "1995లో స్థాపించబడిన స్క్రీన్ అవార్డ్స్‌కు మొదటి వారసత్వం ఉంది: భారతదేశంలో మొట్టమొదటి జ్యూరీ ఆధారిత చలనచిత్ర అవార్డు, ఆస్కార్ నిర్వహణ హాజరై హామీ ఇచ్చిన మొదటి అవార్డు ప్రదర్శన, నేటి సూపర్‌స్టార్‌లలో చాలామంది సంపాదించిన మొదటి ప్రశంస. ది స్క్రీన్ అకాడమీ ప్రారంభం, యూట్యూబ్తో మా భాగస్వామ్యంతో, మేము భారతదేశానికి మరొక మొదటి గుర్తింపును ఇస్తున్నాము – దేశంలోనే అత్యంత విశ్వసనీయమైన, ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందించడంలో మా ఖ్యాతిని పెంపొందించడం, ఇది అద్భుతమైన వినోదంతో అందించబడింది."

# ఐకానిక్ సుపండితో జట్టు కట్టిన ట్రాన్స్‌యూనియన్ సిబిల్

**విజయవాడ, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** భారతీయ క్రెడిట్ వ్యవస్థపై విశ్వసనీయతను పెంపొందించేందుకు కృషి చేస్తున్న అగ్రగామి ఇన్‌సైట్స్, ఇన్ఫర్మేషన్ కంపెనీ ట్రాన్స్‌యూనియన్ సిబిల్, ఒక ప్రముఖ స్టోరీటెల్లింగ్ ఆధారిత బ్రాండ్‌తో జట్టు కట్టడంతో పాటు, వినియోగదారుల ప్రచార కార్యక్రమంతో తమ 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. సిబిల్ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా సుసంపన్న సాంస్కృతిక వారసత్వం, గణనీయమైన ప్రాచుర్యంతో తరతరాలుగా భారతీయులను అలరిస్తున్న అమర్ చిత్ర కథతో కలిసి 'సిబిల్ కీ కహానియా' పేరిట లెజెండరీ టింకిల్ కామిక్ బుక్ స్పెషల్ ఎడిషన్ రూపొందింది. ఇందులో చిరపరిచితమైన టింకిల్ క్యారక్టర్ సుపండితో పాటు ఆర్థిక పరిజ్ఞానం గల సిమ్రన్ అనే కొత్త ఫ్రెండు, అలాగే సిబిల్ స్కోరును వ్యక్తిరూపంలో ప్రతిబింబించే మైసిబిల్ అనే మరో క్యారెక్టరు, వెరసి రెండు కొత్త పాత్రలు ఉంటాయి. రుణ కాన్సెప్టులపై అపోహలు తొలగిస్తూ, క్రెడిట్ బ్యూరో పాత్ర, అలాగే రుణ అలవాట్లు ఏ విధంగా సిబిల్ స్కోరును ప్రభావితం చేస్తాయనే వివరాలను సరదాగా, ఒక కథ చెబుతున్న రీతిలో వివరించేదిగా ఇది ఉంటుంది. ఈ మూడు పాత్రలు కలిసి రుణాలకు సంబంధించిన వివరాలను సులువుగా అర్థమయ్యే విధంగా తెలియజేస్తాయి. సుపండి కథలను చదువుతూ పెరిగిన పెద్దవారితో పాటు ఇప్పుడిప్పుడే ఆర్థిక ప్రస్థానాన్ని ప్రారంభిస్తున్న యువత వరకు అన్ని వర్గాల వారికి రుణాలపై అవగాహన కల్పించే విధంగా ఈ ఎడిషన్ ఉంటుంది. సుపండి మరియు అతని స్నేహితుల 'సిబిల్ కీ కహానియా' స్పెషల్ ఎడిషన్‌ని చదివేందుకు ఇక్కడ క్లిక్ చేయవచ్చు: https://www.cibil.com/content/dam/cibil/web-resources/pdf/comic.pdf?utm_sourceRPR&utm_mediumRack-campaign&utm_campaignRack. ఇదే క్రమంలో, ట్రాన్స్‌యూనియన్ ఇటు ప్రింట్ అటు సోషల్ మీడియాలో కూడా ప్రచార కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. పలు నగరాల్లో రేడియో ప్రచార కార్యక్రమాలు కూడా చేపట్టింది. 'సహీ సిబిల్ స్కోర్, బధాయే ఖుషీ కా స్కోర్' ('సరైన సిబిల్ స్కోరు, మరింతగా పెంచుతుంది మీ ఆనందాల స్కోరును') అనే ట్యాగ్‌లైన్‌తో ఈ ప్రచార కార్యక్రమం ఉంటుంది. క్రెడిట్ స్కోరు అనేది కేవలం అంకెలకే పరిమితం కాకుండా ఇంటి కొనుగోలు లేదా వ్యాపారాన్ని ప్రారంభించడం లేదా విద్యా రుణం ఇలా వ్యక్తిగత ఆకాంక్షల సాధనకు ఏ విధంగా తోడ్పడుతుందనేది తెలియజేసేలా ఇది ఉంటుంది. నేటి ఆకాంక్షల సాధనకు క్రెడిట్‌పై ధీమా కీలకంగా మారిన వైనాన్ని తెలియజేస్తుంది. ఆ పాత మధురాలను, సాంస్కృతికంగా చిరపరిచిమైన క్యారెక్టర్లతో, ఆర్థిక అక్షరాస్యతను మేళవించి రుణాలపై అవగాహన, సిబిల్ స్కోరు ప్రాధాన్యత గురించి ప్రజలకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. "మేం సాధించుకున్న నమ్మకాన్ని, మేము చూపిన ప్రభావానికి ఈ మైలురాయి ఒక నిదర్శనంగా నిలుస్తుంది. ఈ 25 సంవత్సరాలుగా ట్రాన్స్‌యూనియన్ సిబిల్ భారతదేశపు క్రెడిట్ వ్యవస్థకు మద్దతుగా నిలవడంలో పునాదిరాయి పాత్రను పోషిస్తోంది. రుణం అనేది ఏ విధంగా పురోగతికి, పరివర్తనకు తోడ్పడుతోందనేది తెలియజేసే విధంగా ఈ ప్రచార కార్యక్రమాలు రూపొందించబడ్డాయి. భారతదేశపు ఆర్థిక ప్రస్థానంలో మా వంతు పాత్ర పోషిస్తున్నందుకు గర్విస్తున్నాం. సమ్మిళితమైన,




బాధ్యతాయుతమైన విధంగా రుణాలను అందుబాటులోకి తెచ్చేందుకు కట్టుబడి ఉన్నాం" అని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఎండీ, సీఈవో భావేష్ జైన్ తెలిపారు.

# 5 ఏళ్ల వారంటీతో 5-స్టార్ రేటెడ్ ఎయిర్ కూలర్ శ్రేణిని పరిచయం చేసిన కెన్‌స్టార్

**విజయవాడ, ఆగస్టు 21, మేజర్ న్యూస్ :** దాదాపు మూడు దశాబ్దాలుగా భారతదేశంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్ల లో ఒకటైన కెన్‌స్టార్, భారతదేశ మొట్టమొదటి 5 స్టార్ బీఈఈ రేటెడ్ ఎనర్జీ ఎఫిషియంట్ ఎయిర్ కూలర్‌ల ప్రత్యేక శ్రేణిని ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించింది. ఈ కొత్త శ్రేణి కూలర్‌లు 5 ఏళ్ల వారంటీని అందిస్తూ సాటిలేని మనశ్శాంతితో వస్తాయి. ఈ అత్యాధునిక ఆవిష్కరణ కెన్‌స్టార్ "ది పవర్ ఆఫ్ 5" ప్రచారానికి శక్తినిస్తుంది. ఇది సుస్థిరత్వం, శక్తి సామర్థ్యం పట్ల బ్రాండ్ నిబద్ధతను బలోపేతం చేస్తుంది. రాజీలేని కూలింగ్ పనితీరును అందిస్తుంది, కొనుగోలుదారుల నమ్మకాన్ని బలోపేతం చేస్తుంది. కెన్‌స్టార్‌లో, ఆవిష్కరణ అనేది కేవలం సాంకేతికత గురించి కాదు, జీవితాలను మెరుగుపరచడం, నమ్మకాన్ని పెంపొందించడం, కొనుగోలుదారులకు శాశ్వత విలువను సృష్టించడం గురించి. ఈ కొత్త శ్రేణి ఎయిర్ కూలర్లు అత్యాధునిక సాంకేతికతతో శక్తి సామర్థ్యాన్ని మిళితం చేస్తాయి. విద్యుత్ వ్యయాలను ఆదా చేస్తూ అత్యు త్తమ కూలింగ్ పనితీరును నిర్ధారిస్తాయి. పవర్ ఆఫ్ 5తో పాటు, కూలర్లు బిఎల్డిసి మ్యాక్స్ టెక్నాలజీ, శక్తి వంతమైన గాలి డెలివరీ కోసం క్వాడ్రా ఫ్లో టెక్నాలజీ, మెరుగైన కూలింగ్, మన్నిక కోసం హైడ్రో డెన్స్ మెష్ హనీకోంబ్ కూలింగ్ ప్యాడ్‌లు & బలమైన పనితీరు, ఎక్కువ జీవితకాలం కోసం హెవీ డ్యూటీ & డబుల్ బాల్ బేరింగ్ మోటార్ తో అమర్చబడి ఉంటాయి. ఈ సందర్భంగా లికెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్‌లి మాట్లాడుతూ, "కొత్తగా ప్రవేశపెట్టబడిన బిఇఇ 5-స్టార్ రేటింగ్ కలిగిన కెన్‌స్టార్ కూలర్ల శ్రేణి సుస్థిరత్వం పట్ల మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం. ఇది మరింత పర్యా వరణ అనుకూల, శక్తి-సమర్థవంతమైన రేపటి కోసం భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఉంటుంది. కెన్‌స్టార్‌లో, నిజమైన విజయం మనం సాధించే మైలురాళ్ల ద్వారా కాదు, మనం సేవ చేసేవారికి మనం అం దించే చిరునవ్వుల ద్వారా కొలవబడుతుందని మేం విశ్వసిస్తున్నాం. మేం రూపొందించే ప్రతి ఉపకరణం కచ్చితత్వం, నాణ్యత, రోజువారీ జీవితాన్ని మెరుగుపరిచే వాగ్దానంతో రూపొందించబడింది. అత్యుత్తమ సామ ర్థ్యం, రాజీలేని నాణ్యత, అసాధారణమైన మన్నిక, మేము సేవ చేసే ప్రతి ఇంటికి విశ్వసనీయత వాగ్దానంతో పాటు సాటిలేని పనితీరును ఒకచోట చేర్చడానికి మా అంకితభావాన్ని పవర్ ఆఫ్ 5 సంపూర్ణంగా ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. కెన్‌స్టార్ నేషనల్ సేల్స్ హెడ్ సంతోష్ భామ్రే మాట్లాడుతూ, "భారతదేశంలో మొట్టమొదటి 5 స్టార్ రేటెడ్ ఎయిర్ కూలర్ శ్రేణిని పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ విజయం మా కస్టమర్ల విశ్వా సాన్ని మరింత బలోపేతం చేస్తుంది. వారు మరింత సమాచారంతో కూడిన కొనుగో లు నిర్ణయం తీసుకోడానికి వీలు కల్పిస్తుంది. 5 ఏళ్ల వారంటీతో పాటు ఈ గుర్తింపు అనేది సాంకేతిక ఆవిష్కరణలు, అత్యుత్తమ శక్తి సా మర్థ్యం, నాణ్యతపై రాజీపడకుండా పోటీ ధరలకు ఉత్పత్తులను అందించడంలో కెన్‌స్టార్ నిబద్ధతకు నిజమైన ఆమోదం" అని అన్నారు. గత 29 సంవత్స రాలుగా, కెన్‌స్టార్ నాణ్యత, ఆవిష్కరణ, విశ్వసనీయతను మిళితం చేసే ఉత్ప త్తులను అంది స్తూ, వినియోగదారుల జీవితాల్లో ఆనందాన్ని తీసుకువస్తోంది. ఈ తాజా ఆవిష్కరణతో, భారతీయ కుటుం బాల మారుతున్న అవసరాలను తీర్చడమే కాకుండా వాటిని అధిగమించే ఉపకరణాలను రూపొందించ డంలో బ్రాండ్ తన నిబద్ధతను కొనసాగిస్తోంది. నమ్మకం, నాణ్యత, సుస్థిరత్వంపై నిర్మించిన వారసత్వంతో, కెన్‌స్టార్ తాజా ఆవిష్కరణ గృహోపకరణాల




రంగంలో తన నాయకత్వాన్ని పునరుద్ఘాటిస్తుం ది. భారతదేశం అంతటా ఇళ్లలోకి ఆనందం, సౌకర్యం, సామర్థ్యా న్ని తీసుకురావడానికి బ్రాండ్ ప్రయాణంలో పవర్ ఆఫ్ 5 ఎయిర్ కూలర్‌ల ప్రారంభం మరొక మైలురాయి. విభిన్న కస్టమర్ల అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన విస్తృతమైన కూలర్ శ్రేణి శైలి, కార్యాచరణ, ఆవిష్కరణ లను మిళితం చేసి, శీతలీకరణ పరిష్కారాలలో కొత్త ప్రమాణాన్ని ఏర్పాటు చేస్తుంది.

# రైతుల శ్రేయస్సే ప్రధాన ధ్యేయం



జి.కొండూరు మేజర్ న్యూస్ : రైతుల శ్రేయస్సే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, పీఏసీఎస్ త్రిసభ్యకమిటీలు కూడా అదేవి కృషి చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.మైలవరం మండలం వెల్వడం పీఏసీఎస్ చైర్మన్ గా పురమ సతీష్ కుమార్, కమిటీ సభ్యులుగా గంజా ఆంజనేయులు, ప్రతిపాటి వినోద్ రావు, శుక్రవారం సొసైటీలో బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ నూతన త్రిసభ్య కమిటీని అభినందించి, వారికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రైతుల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సాగు కోసం నీటి వనరులు, సరసమైన ధరలకు విత్తనాలు, ఎరువులు, పంటల కనీస మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.అదేవిధంగా రైతన్నల కష్టాలను అర్థం చేసుకొని, గ్రామ స్థాయిలో సహాయం అందించడంలో సొసైటీల పాత్ర మరింత పెరగాలని సూచించారు. సొసైటీలలో చిన్న సన్నకారు రైతులు ఎక్కువగా ఉంటారని అన్నారు. రైతులకి అందుబాటులో ఉండి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. సొసైటీని ఆర్థికంగా మరింత బలోపేతం చేయాలని సూచించారు. సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిగూడెంలో మండల మహిళ సమైక్య సమావేశం




రెడ్డిగూడెం, ఆగస్టు 22, మేజర్ న్యూస్: మండలంలోని గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో శుక్రవారం మండల మహిళా సమైఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా వివో సభ్యత్వం నిమిత్తం గ్రూపు సభ్యులు సంవత్సరానికి ఒక్కసారి ప్రతి గ్రూపు కు 2400 /- వివో బ్యాంకు ఖాతాకు ఇప్పటి వరకు చెలించడం జరుగుతుంది. కానీ ఇప్పుడు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాలు ప్రకారం వివో లకు సభ్యత్వం వసూలు చేయవద్దని సర్క్యులర్ రూపంలో ఆదేశాలు జరిచేయడం జరిగింది. కావునా ఇప్పటి నుండి వివో ఏ లు, సీసీ లు, ఏ వివో లలో కూడా గ్రూపు సభ్యులనుండి సభ్యత్వం 2400 రూపాయలు వాసు లుచేయకూడదని ఈ సమావేశంలో తెలియజేయడం జరిగింది. అలాకా కుండా ఎక్కడైనా గ్రూపు సభ్యులనుండి సభ్యత్వం కోసం డబ్బులు వసూలు చేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏపిఎం బొలగాని రామకృష్ణ తెలియజేయడం జరిగింది.అలాగే ఈ సమావేశంలో వివో ల పనితీరును గురించి మాట్లాడుతూ అన్ని వివో లలో నెలకు 2 సమావేశాలు జరిగేలా సీసీ లు చూడాలని, అలాగే అర్హత ఉన్న ప్రతి గ్రూపుకు బ్యాంక్ ఋణాలు అందేలా చూడాలని, ఋణము తీసుకున్న ప్రతి సభ్యురాలకి ఆదాయభివృద్ధి కార్యక్రమం ఉండేలా వివో ఏ లు చూడాలని అన్నారు. అలాగే స్త్రీనిది ఋణాలు, ఉన్నతి ఋణాలు, సిఐఎఫ్ ఋణాలు అన్ని 100 శాతం రికవరీ జరిగేలా చూడాలి. అలాగే ఓ ఎన్ డి సి క్రింద ప్రతి గ్రామంలో గ్రూపు సభ్యులు తయారు చేసే ప్రొడక్ట్ లను ఆన్లైన్ ద్వారా అమ్ముకునే అవకాశం కల్పించాలని అటువంటి వారిని వివో ఏ లు గుర్తించి వారి వివరాలు ఆన్లైన్ చేసేలా చూడాలి అని, అలాగే గ్రూపు సభ్యులు బ్యాంకు ఋణాలు నేరుగా బ్యాంకు కౌంటర్లో మాత్రమే చెల్లించాలి, బిసి పాయింట్ లలో ఎక్కడా చెల్లింపు లు జరగకుండా వివో ఏ లు, సీసీ లు చూడాలి అని ఏపిఎం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ప్రెసిడెంట్ కె.శిరీషా, ఎమ్మెస్ సెక్రెటరీ సీతామహలక్ష్మీ, కోశాధికారి సుజాత, సీసీలు మణి, సుందరమ్మ, రత్నావలి, ఎం ఎస్ ఏ రమాదేవి, ఎమ్మెస్ ఓబి సభ్యులు, అన్ని గ్రామాల వివో ప్రెసిడెంట్లు, వివోఏలు పాల్గొన్నారు.

## దేవాలయ ప్రతిష్ట పెంచేందుకు పని చేయండి



పెదపారుపూడి ఆగస్టు 22 మేజర్ న్యూస్: పెదపారుపూడి మండల పరిధిలోని వెంట్రప్రగడ గ్రామంలో చేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత నామేశ్వర స్వామి దేవాలయము నూతన ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్స వములో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన పాలకవర్గసభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా జాజుల వెంకటేశ్వరరావు, పాలక మండలి సభ్యులుగా బయవరపు నాగలక్ష్మి, మట్టా నాగమణి, కూనపరెడ్డి శ్రీనివాసరావు, తిరుక్కోవల్లూరి సరస్వతి, పెండ్యాల రాధాకృష్ణ, పలగాని అర్జునమ్మ, మయ నాగమణి లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ నూతన పాలకవర్గం దేవాలయ ప్రతిష్టను పెంచేందుకు, భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించేందుకు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పార్టీ సీనియర్ నాయకులు సూరపనేని వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థికసహాయం

చల్లపల్లి, మేజర్ న్యూస్ : చల్లపల్లి మండలం రామానగరంకు చెందిన గొడవర్తి హేమలత అనారోగ్యంతో మృతిచెందగా పేద ఆర్యవైశ్య కుటుంబం కావటంతో అంత్యక్రియల కోసం చల్లపల్లి శ్రీఆర్యవైశ్యసంఘం, వాసవీక్లబ్ ప్రతినిధులు ఆర్థికసహాయం అందచేశారు. ఆర్యవైశ్యసంఘం తరపున రూ.మూడు వేలు, వాసవీక్లబ్ తరపున రూ.7500 కలిపి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్యసంఘం అధ్యక్ష, కార్యదర్శులు అన్నవరపు పాండురంగారావు, వరదా హరిగోపాల్, వాసవీక్లబ్ కార్యదర్శి గోళ్ల వెంకటరత్నం, మాజేటి రంగారావు, దింటకుర్తి జ్యోతి, తమ్మన సతీష్కుమార్లు పాల్గొన్నారు. నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా, అంగీకరించి హేమలత నేత్రాలను దానంచేశారు.

## సహకార సంఘాల నూతన పాలవర్గ ప్రమాణస్వీకారం



పెదపారుపూడి ఆగస్టు 22 మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెంట్రప్రగడ, వానపాముల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. తులత వండర్ ప్రగడ గ్రామంలోని సహకార సంఘం ప్రమాణస్వీకారం మహోత్సవంలో పాల్గొన్న, పాల్గొనేందుకు విచ్చేసిన కుమార్ రాజాకు గ్రామస్థులు రైతులు ఘన స్వాగతం పలికారు ట్రాక్టర్లతో ర్యాలీగా గ్రామంలోకి ఎమ్మెల్యేను తోడుకొని వచ్చారు అనంతరం జరిగిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వారికి సహకారిగా ఉండాలని నూతన కార్యవర్గానికి సూచించారు. సహకార సంఘం చైర్మన్ గా కూచిపూడి వెంకటసుబ్బారావు (సుబ్బయ్య), సభ్యులుగా కొమ్ము వీర్రాజు, గుండేటి అర్జున్ రావు లు బాధ్యతలు చేపట్టారు. ఈఅనంతరం వానపాముల లో జరిగిన కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొన్నారు. వానపాముల సహకార సంఘం చైర్మన్గా వేములపల్లి నరసింహారావు, సభ్యులుగా సాయల బసవ శంకరరావు, మోచర్ల నరసింహ బాబురావులు బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమాలలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పార్టీ నాయకులు సూరపనేని సత్యనారాయణ, చిలకా ఆంజనేయులు, రవికుమార్, ఇందిర పాల్గొన్నారు.

## గోవర్ధన్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే జగన్మోహనరావు



నందిగామ, ఆగస్టు 22,, మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వం ఆయనపై అక్రమ కేసులు బనాయించి జైల్ కి పంపిన నేపధ్యంలో బెయిలుపై విడుదలైన సందర్భంగా తాడేపల్లి లోని మాజీ మంత్రి కాకాని గోవ ర్ధన్ రెడ్డి అతిథిగృహంలో నందిగా మ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు నియోజకవర్గ నాయకులతో కలిసి ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



జి.కొండూరు మేజర్ న్యూస్ : కొండపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో హైస్కూలు వద్ద నుంచి ఎర్ర బ్రిడ్జి హైవే వరకు రూ.43.45 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన కొండపల్లి మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఎప్పటినుంచో ఈ రహదారి సమస్య అలానే ఉందన్నారు. ప్రజలు ఇక్కడ చాలా ఇబ్బందులు పడ్డారని, ఈ రోడ్డు నిర్మాణంతో అన్ని అవస్థలు తొలగిపోతాయన్నారు. సాధ్యమైనంత త్వరగా రహదారి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ నూతన పాలకవర్గం కూడా కొండపల్లి పట్టణ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి, నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం



నందిగామ, ఆగస్టు 22, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ గణేష్ ఉత్సవ సమితి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా గణపతి ఉత్సవ సమితి అధ్యక్షులు త్రిమూర్తి రాజు ఉపాధ్యక్షులు బబ్బూరి శ్రీరామ్ ఆధ్వర్యంలో నందిగామ శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో నందిగామ లోని వినాయక చవితి ఉత్సవ సభ్యులకు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించాలని సనాతన సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించాలని నీటిని కాలుష్యం చేయకుండా మట్టి గణపతి విగ్రహాలని వాడాలని గవర్నమెంట్ అధికారుల ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారంగా ఏదైనా మీపై ఒత్తిడి తీసుకొస్తే జిల్లా కమిటీ వారికి తెలియపరచాలని నిబంధనలకు అనుకూలంగా కమిటీలు కూడా నిబంధనలను పాటించాలని మహోత్సవాన్ని గణేష్ మహోత్సవాన్ని కుల మతాలకు అతీతంగా సామరస్యంగా జరపాలని ఈ సందర్భంగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమం తొర్లికొండ సీతారామయ్య, వందేమాతరం అశోక్ ఆధ్వర్యంలో నందిగామ పట్టణంలోని గణేష్ ఉత్సవ కమిటీల వారు పాల్గొన్నారు.

## శ్రీ బాలమ్మ తల్లి గుడి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా



పెదపారుపూడి ఆగస్టు 22 మేజర్ న్యూస్: మండల పరిధిలోని జమీదింట కుర్రు గ్రామంలో శుక్రవారం జరిగిన శ్రీ బాలమ్మ తల్లి అమ్మవారి గుడి ప్రారంభోత్సవం వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కుమార్ రాజాకు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని ప్రజల నుండి యోగక్షేమాలను, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శనివారం మండలంలో కరెంటు ఉండదు

గుడ్లవల్లేరు ఆగస్టు 22 మేజర్ న్యూస్: గుడ్లవల్లేరు మండలంలోని విద్యుత్ వినియోగదారులకు 23/08/2025 ( శనివారం) మండలం మొత్తం కరెంటు ఉండదని, మెయింటనెన్స్, విద్యుత్ లైన్ల మరమ్మతులు జరుగుతున్న కారణంగా ఉదయం 08:00 గంటల నుండి12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని, విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును కావున గమనించగలరని గుడివాడ ఏపిసిపిడిసిఎల్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ జిబి శ్రీనివాస్ తెలిపారు.

# బాధ్యతారాహిత్యానికి బ్రాండ్ కంచికచర్ల గ్రామపంచాయతీ





## ప్రధాన వీధుల్లో సెప్టిక్ ట్యాంక్ నీరు పారుదల

## చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు

## పంచాయతీ వారి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని వైనం

**కంచికచర్ల ఆగస్టు 22మేజర్ న్యూస్:** కంచికచర్ల గ్రామపంచాయతీ వారి నిర్లక్ష్యానికి స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రోడ్లో గత నెల రోజుల పైబడి నుండి సెప్టిక్ ట్యాంకుల ద్వారా దుర్వాసన వచ్చే నీరు పారుదలై నిల్వ ఉండటం నిదర్శనం అని చెప్పవచ్చు. సంబంధిత పంచాయతీ అధికారులకు తెలిపినప్పటికిని పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్లో పాదచారులు ద్విచక్ర వాహనదారులు ముక్కు మూసుకొని నడవాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. ఈ రోడ్లో ప్రధానాస్పత్రులు రెండు ఉన్నాయి. హాస్పటల్ కి వచ్చే రోగులు,చిన్న పిల్లలు అంటు వ్యాధులు వస్తాయని భయాందోళన చెందుతున్నారు. పేరుకు మేజర్ పంచాయతీ అయినా పారిశుద్ధ్యం,మురుగు కాలువలు, మంచినీటి సరఫరా విషయంలో మైనర్ పంచాయతీ కన్నా వెనకబడి ఉన్నదని విమర్శలు వస్తున్నాయి. అంతర్గత రోడ్లు అంతరించిపోయి ఆక్రమణలకు గురవుతున్న పంచాయతీ వారు బాధ్యతరాహిత్యానికి బ్రాండ్ అంబాసిడర్గా నిలిచారు. ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేకపోవడం గమనార్హం. ఈ మధ్యకాలంలో పంచాయతీ పరిధిలో పెద్ద పెద్ద భవనాలు, అపార్ట్మెంట్లు నిర్మాణం జరుగుతుంది. ఈ భవనాల సెప్టిక్ ట్యాంక్ నీరు సరాసరి మురుగు కాలవలలో వదులుతున్నప్పటికిని ఎటువంటి అజమాయిషి లేక పోవడం పంచాయతీ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా అని చెప్పవచ్చు. ఎవరికి వారు సెప్టిక్ ట్యాంకు లకు మోటార్లు ఏర్పరిచి దుర్వాసన వచ్చే నీళ్లు కాలవలలో వదలటం అలవాటైపోయిందని విమర్శలు వస్తున్నాయి. ఆయా ప్రాంతాలలో వ్యాపారస్తులు, నివాసస్తులు,పాదచారుల కు దుర్వాసన భరించలేని పరిస్థితి నెలకొంది.ఇకనైనా పంచాయతీ అధికారులు ఇటువంటి కార్యకలాపాలను నిలుపుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

# రైల్వే సమస్యల పరిష్కారానికి ఎంపీ కేశినేని శివనాథ్ కృషి



**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్, రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చిన లెవెల్ క్రాసింగ్ నెం. 316 (విజయవాడ – గుణదల స్టేషన్ల మధ్య ), లెవెల్ క్రాసింగ్ నెం. 147 (రాయనపాడు – కొండపల్లి స్టేషన్ల మధ్య ), లెవెల్ క్రాసింగ్ నెం. 148 (విజయవాడ – రాయనపాడు స్టేషన్ల మధ్య), లెవెల్ క్రాసింగ్ నెం.8 (విజయవాడ –గుడివాడ లైన్, గుణదల సమీపంలో) లకు త్వరగా టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్కుమార్ శ్రీవాస్తవ ను ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో శుక్రవారం రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్కుమార్ శ్రీవాస్తవ ను ఎంపీ కేశినేని శివనాథ్ కలిసి విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని రైల్వే సమస్యలను తక్షణం పరిష్కరించి..పలు లెవల్ క్రాసింగ్ వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. అలాగే చారిత్రత్మకమైన ప్రదేశం, గేట్ వే ఆఫ్ అమరావతిగా వున్న మైలవరం నియోజకవర్గంలోని కొండపల్లి రైల్వే స్టేషన్ను అమృత భారత్ 2.0 కింద ఆధునీకరించాలని కోరారు. లక్ష మంది జనాభా వున్న కొండపల్లి రైల్వే స్టేషన్లో ఉన్న సదుపాయాలు పరిమితంగా ఉండటంతో, స్టేషన్ను విస్తరించాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రస్తుతం కొండపల్లి స్టేషన్లో 366 మీటర్ల పొడవు ఉన్న ప్లాట్ఫాం మాత్రమే వుందని,, అందులో 136 మీటర్లు హై లెవల్, మిగతా 230 మీటర్లు లో లెవల్ ప్లాట్ఫాం గా వుండటంతో ప్రయాణికుల రైళ్లు ఎక్కటానికి, దిగటానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రయాణికులు సౌకర్యంగా బోగీల్లో ఎక్కే విధంగా ప్లాట్ఫాంను విస్తరించటంతో పాటు ప్రయాణీకులకు అవసరమైన మౌలిక సుదపాయాలు కూడా కల్పించాలని కోరారు. అమృత భారత్ 2.0 కింద కొండపల్లి రైల్వే స్టేషన్ ను ఆధునీకరిస్తే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలు, జిల్లాల నుంచి అమరావతి రావాలనుకునే ప్రజలకు ఎంతో సౌకర్యంగా, దగ్గర మార్గం గా వుంటుందన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన అభ్యర్ధనలపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించారు.



## కరకట్టను ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలి

**మోపిదేవి మేజర్ న్యూస్ :** దివిసీమకు కృష్ణా నది వరద ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో కరకట్టను అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం మోపిదేవి మండలం ఉత్తర చిరువోల్లంకలో ఔట్ ఫాల్ స్లూయీజును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరిశీలించారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద నుంచి ఐదు లక్షలకు తగ్గకుండా వరద కొనసాగుతున్న పరిస్థితిలో అధికారులు అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. ఆయన వెంట ప్రాజెక్టు కమిటీ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ డీఈఈ బీబీఎస్ గణపతి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు, పీఏసీఎస్ అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, బాదర్ల లో లాక్షు నాయుడు, కోలపల్లి శ్రీవర్ష, కోసూరు శివాజీ, మెరకనపల్లి నరేష్, కృష్ణాంజనేయులు, కూరేటి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



**పెడన మేజర్ న్యూస్ :** అక్టోబర్ 6. 7 తేదీలలో పలనాడు జిల్లా సత్తెనపల్లిలో జరుగు చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సంబంధించి న ప్రచార పోస్టర్లను కరపత్రంలను కృష్ణజిల్లా కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించామనీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లల మర్రి బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతను రక్షిస్తామని వాగ్దానాలు చేసి కార్పొరేట్ పవర్ లూమ్స్ యజమానులకు కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ చేనేతకు మరణ శాసనాన్ని రాస్తున్నారు అన్నారు. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ను వస్త్రాలను పవర్ లూమ్స్ యజమానులు తయారు చేస్తుంటే వారిపై చర్యలు తీసుకోకుండా వారిని ప్రోత్సహించడం సరైనది కాదని చెప్పారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం, ఇప్పటి కూటమి ప్రభుత్వం చేనేతకు సహకార సంఘాలకు రావాల్సిన యారన్ సబ్సిడీ పావలా వడ్డీ ప్రైవేట్ కింద 156 కోట్ల రూపాయలు సహకార సంఘాలకు చెల్లించాల్సి ఉండగా నిధులు విడుదల చేయకపోవడంతో సహకార సంఘాలు బ్యాంకులకు సకాలంలో అప్పులు తీర్చలేక పోవడంతో నాబార్డ్ సంస్థ సహకార సంఘాలకు చక్ర వడ్డీలు వేస్తున్నారు సహకార సంఘాలు కార్మికులకు పని కల్పించలేక పోవడంతో సహకార సంఘాలు మూతపడుతున్నాయి కనుక వెంటనే సహకార సంఘాలకు ఇవ్వవలసిన 156 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సహకార సంఘాల కార్మికులకు ఇవ్వవలసిన ఐదు కోట్లు రూపాయలు విడుదల చేయాలని నేత నేసే చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత కరెంటు అందరికీ ఇవ్వాలని అలాగే సీఎం చంద్రబాబు ప్రకటించిన చేనేత కార్మికులకు 25వేల రూపాయలు ఇస్తామన్నారు వెంటనే విధివిధానాలు ప్రకటించి జీవో విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గోరు రాజు వాసా గంగాధర్ రావు పంచల రామనరసింహారావు పుట్ల పెరయిలింగం పొన్న సత్యనారాయణ తిరువీధుల బాపనయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్టేడియంలో వసతులను పెంచండి

- ప్రమాదకరంగా ఉన్న రూములను సీజ్ చేయండి
- నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ స్టేడియంలో వసతులను పెంచాలని, పాతవి పాడైపోయిన ప్రమాదకరమైన బిల్డింగ్లను, రూములను సీజ్ చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్డులో గల దండమూడి రాజగోపాలరావు స్టేడియంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టేడియంలో ఆడుకునేందుకు వచ్చేవారికోసం మరింత వసతుల్ని పెంచాలని, స్కెటింగ్ రింక్ను అభివృద్ధి చేయాలని, పాతవి, పాడైపోయి, ప్రమాదకరమైన రూములను సీజ్ వేయాలని అన్నారు. అంతే కాకుండా అక్కడ ప్రమాదకరమైన మూడు రూములను గుర్తించారు. అందులో ఒక రూము ను సీజ్ చేశారు. మిగితా రెండు రూములను సీజ్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీర్లు స్ట్రక్చరల్స్ స్టెబిలిటీ చూసి, వాటిపై సరైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఏ.శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ సామ్రాజ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రారంభమైన సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 22, మేజర్ న్యూస్ :** నగరంలోని లబ్బీపేట రెడ్ సర్కిల్లోని బిషప్ అజరయ్య బాలికల కళాశాల పరీక్ష కేంద్రంలో ప్రారంభమైన యూపీఎస్సీ మెయిన్స్ పరీక్షలలో భాగంగా తొలి రోజు శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐదురోజుల పాటు నిర్వహించే మెయిన్స్ పరీక్షలలో నేటి తొలి రోజు పరీక్షకు 106 మంది అభ్యర్థులు గాను 102 మంది హాజరయ్యారన్నారు. విభిన్నప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష కేంద్రంలో చేసిన ఏర్పాట్లును పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణకు 11 మంది ఇన్విజిలేటర్లు, ఇద్దరు వెన్యూ సూపర్వైజర్లు, ఇద్దరు అసిస్టెంట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రంలో అన్ని మౌలిక వసతులు కల్పించామని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమై ఏర్పాట్లతో ప్రశాంతంగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. నేటి నుండి ప్రారంభమైన పరీక్షలు ఈ నెల 23,24, తిరిగి 30,31వరకు ఐదు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అధికారులు బి.రామకృష్ణ నాయక్, సి.లక్ష్మీ నారాయణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కె.సంధ్య, వైస్ ప్రిన్సిపల్ వి.సునీతఉన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు
చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం,
గంపలగూడెం మండలాల్లో పని
చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999